రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

నస్రుల్లాబాద్ మండలం దుర్కి పారిజాత రైస్‌మిల్లులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నస్రుల్లాబాద్, మే 27 : రైతులకు ఇబ్బంది కలిగించొద్దని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కి పారిజాత రైస్‌మిల్, బస్వాయి పల్లి లక్ష్మి శ్రీనివాస రైస్ మిల్లులను ఆయన సోమవారం పరిశీలించారు. రైస్ మిల్లు వద్దకు వచ్చిన ధాన్యం లారీలను త్వరగా ఖాళీ చేయించుకోవాలని, వర్షాకాలం వస్తున్నందున ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేసి, రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని రైస్‌మిల్ యజమానులకు సూచించారు. ఆయన వెంట డీటీ భావయ్య, గిర్దావర్ హన్మాండ్లు ఉన్నారు.

బాధితులకు న్యాయం చేసేందుకు కృషి

■ బోర్లంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్

బాన్సువాడ రూరల్, మే 27 : బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో ఆదివారం మధ్నాహ్నం వీచిన ఈదురు గాలులతో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, నష్టపోయిన కుటుంబాల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందించి న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్‌తో కలిసి బోర్లం గ్రామంలో ఆయన సోమ వారం పర్యటించారు. ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిరా శ్రయులైన బాధిత కుటుంబాలను పరామర్శించి మాట్లా డారు. నష్టపోయిన కుటుంబాలకు తక్షణమే 15 కిలోల చొప్పున బియ్యం అందించాలని తహసీల్దార్ వరప్రసాద్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తుతో నష్టం జరగడం బాధాకరమని అన్నారు. అధికారులు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ నష్టం అంచనా వేస్తారని, నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసి అర్హులైన వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఈదురు గాలులకు గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేలకూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, యుద్ధప్రాతి పదికన సిబ్బందితో మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫ రాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కష్ట కాలంలో ప్రజ లకు నాయకులు, అధికారులు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ దొడ్ల నీరజావెం కట్రాంరెడ్డి, ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయ ణరెడ్డి, మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, ఎంపీటీసీ శ్రావణి, గ్రామ స్తులు శ్రీనివాస్‌రెడ్డి, పర్వంరెడ్డి, కాశీరాం, దేవేందర్‌రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, జలీల్, సతీశ్‌గౌడ్, విఠల్, సాయిలు తదిత రులు ఉన్నారు.

బోర్లంలో నేలమట్టమైన ఇంటిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

పాఠశాలను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

బీబీపేట్, మే 27 : బీబీపేట్ మండలం యాడారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణాగౌడ్ సోమవారం సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన పను లను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీహరి రాజు బాధ్యతల స్వీకరణ

బాన్సువాడ టౌన్, మే 27 : బాన్సువాడ మున్సిపల్ కమిష నర్ శ్రీహరి రాజు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ అభినందనలు తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

కామారెడ్డి రూరల్, మే 27 : ముఖ్యమంత్రి సీఎంవో కార్యాలయం నుంచి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, త్వరలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించ నున్నారని తెలిపారు. సీఎంవో కార్యాలయం నుంచి జిల్లాకు సంబంధించిన 362 ఫిర్యా దులు వచ్చాయన్నారు. వాటిని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి వెంటనే పరిష్కరించా లని సూచించారు. దరఖాస్తుల తిరస్కరణ లేదా పరిష్కరించకపోవడానికి కార ణాలు ఉంటే ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలన్నారు. పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టంచేశారు. డౌన్‌లోడ్, రిప్లయ్ పంపడంలో సాంకేతిక సలహాలకు ఈడీఎంను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏవో మసూద్ అహ్మద్, పర్యవేక్షకులు పాల్గొన్నారు

రామాలయంలో చోరీ

కొల్లూర్‌లో పగులగొట్టిన హుండీని పరిశీలిస్తున్న ఎస్సై చంద్రయ్య

బాన్సువాడ, మే 27 : బాన్సువాడ మండలంలోని కొల్లూర్ గ్రామంలో ఉన్న రామమందిరంలో ఆది వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ప్రాంగ ణంలోని హుండీని పగులగొట్టి అందులోని డబ్బును ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం గ్రామస్తులు పోలీ సులకు సమాచారం అందించడంతో పట్టణ ఎస్సై చంద్రయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గ్రామ స్తులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రాజంపేట్/మాచారెడ్డి, మే 27 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధి కారిణి సుప్రజ్యోతి హెచ్చరించారు. రాజంపేటలోని రైతు వేది కలో మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల డీలర్లతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు రసీదును తప్ప కుండా ఇవ్వాలన్నారు. అనంతరం మండలంలోని వివిధ విత్త నాల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, స్టాక్‌బోర్డు, విత్తనాల స్టాక్‌ను పరిశీలించారు. డీలర్ల నుంచి విత్త నాలు కొనుగోలు చేసిన రైతుల వివరాల నమోదు రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు మౌనిక, శిల్ప, మనుష్య, శ్రీకాంత్, డీలర్లు పాల్గొన్నారు. రైతులకు నకిలీ విత్త నాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవ సాయశాఖ అధికారిణి రమ్యశ్రీ అన్నారు. మాచారెడ్డి మండ లంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లోని రైతువేదికలో సోమవారం ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయించవద్దని, రైతు లకు అవసరమయ్యే విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి జీలుగ, జనుము విత్తనాల పంపిణీ

భిక్కనూరు, మే 27 : భిక్కనూరులోని సింగిల్ విండో ఆధ్వర్యం లో మంగళవారం నుంచి జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ భూమయ్య తెలిపారు. రైతులు తమవెంట ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తెచ్చు కోవాలని సూచించారు. జనుము 40 కేజీలు రూ.1,448, జీలుగ 30 కేజీల బస్తా 1,116 రూపాయలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజంపేట మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల డీలర్లతో మాట్లాడుతున్న ఏవో సుప్రజ్యోతి

రాజంపేటలోని ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారిణి

రేపు ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

ఎల్లారెడ్డి, మే 27 : ఎల్లారెడ్డి పట్టణంలోని గిరిజన గురుకుల సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 29న స్పాట్ అడ్మిషన్లు తీసు కోనున్నట్లు ప్రిన్సిపాల్ మౌనిక సోమవారం ఒక ప్రకనటలో తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న సీట్లను కౌన్సెలింగ్ ద్వారా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైపీసీ, ఎంపీసీలో అడ్మి షన్ కావాల్సిన విద్యార్థులు 29న ఉదయం 10.30 నుంచి 12.30 గంటలోపు అన్ని అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలి

పెద్ద కొడప్‌గల్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో నాగరాజు

పెద్ద కొడప్‌గల్, మే 27: వచ్చే నెలలో నిర్వహించనున్న హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధంగా చేయాలని డీఎల్‌పీవో నాగరాజు అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం, కంపోస్ట్ షెడ్డు, వైకుంఠధామం, నర్సరీలను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీల పనుల నిర్వహణపై నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలని, కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటి సంరక్షించాలని సూచించారు. వర్షాకాలంలో నాటేందుకు పండ్లు, పూలు, వివిధ రకాల మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సూర్యకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లైసెన్సు ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

ఎల్లారెడ్డి, మే 27: వర్షాకాలంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు కచ్చితంగా లైసెన్సు ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, ఇతరుల వద్ద కొనుగోలు చేస్తే వ్యవసాయ శాఖ అధికారులు నష్ట సమయంలో సహకరించ లేరని ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ ఏఈవో రాజాగౌడ్ అన్నారు. సోమ వారం మండలంలోని వెల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు మాయ మాటలు చెప్పి అవ సరం లేని పురుగుల మందులను విక్రయిస్తే వాటి నాణ్యత గురించి ప్రశ్నించాలన్నారు. రైతులకు తాము కార్యాలయంలో అందుబాటులో ఉంటామని, విత్తనాలు, పురుగు మందుల విషయంలో ఎలాంటి సలహాలు అవసరమైనా తమను సంప్ర దించాలని సూచించారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఏఈవో రాజాగౌడ్

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

నిజాంసాగర్, మే 27: మండలంలోని మాగి గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో కుస్తీపోటీలను నిర్వహించారు. 50 రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీలు వెండి కడియంతో ముగిశాయి. పోటీలో పాల్గొన్న మల్లయోధులకు పిట్లం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత చీకోటి రాంకిష్టయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చీకోటి మనోజ్ పటేల్ 5తులాల వెండి కడియం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి అమర్ ప్రసాద్, గుర్రపు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చీకొటి నారాయణ, కురుమ సంఘం అధ్యక్షుడు కురుమ బీరయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు వైస్ ఎంపీపీ ఎన్నిక

శిబిరానికి తరలిన ఆరుగురు ఎంపీటీసీలు

నాగిరెడ్డిపేట, మే 27: ఈ నెల 29న వైస్ ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో పోచారం ఎంపీటీసీ సభ్యుడు టేకులపల్లి వినీత దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో ఐదుగురు ఎంపీటీసీలు సోమవారం క్యాంపునకు తరలివెళ్లారు. గత నెల 4న ప్రస్తుత వైస్ ఎంపీపీ, ఇన్ చార్జి ఎంపీపీ రాజ్‌దాస్‌పై ప్రవేశపెట్టిన అవి శ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో రెండు రోజుల నుంచి నూతన వైస్ ఎంపీపీ ఎన్నిక కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైస్ ఎంపీపీగా ఉన్న రాజ్‌దాస్ తన పదవిని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తుం డగా.. మరో పక్క ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు శిబిరం బాట పట్టారు. ఈనెల 29న జరిగే వైస్ ఎంపీపీ ఎన్నికలో ఎలాంటి నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటా యోనని మండల ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

నేత్ర వైద్యశిబిరంలో 68 మందికి పరీక్షలు

నాగిరెడ్డిపేట, మే 27: మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ బాన్సువాడ అధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబి రంలో 68 మందికి ఆప్తాలమిస్ట్ హరికిషన్ రావు పరీక్షలు తెలిపారు. అనంతరం ఉచి తంగా అద్దాలు, మందులను పంపిణీ చేశారు. ఎనిమిది మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించి, వారిని శస్త్రచికిత్స కోసం కామారెడ్డి లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. 12 మందికి దృష్టి లోపాలు ఉండగా.. వారికి కంటి అద్దాలు అందజేశారు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి దవాఖానకు తరలించి నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో పీహెచ్‌సీ వైద్యుడు సృజన్‌కుమార్, సిబ్బంది మురళి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న నేత్ర వైద్యుడు హరికిషన్‌రావు

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి

నిజంసాగర్, మే 27 : మండల, గ్రామ అధి కారులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి అన్నారు. సోమవారం ఎంపీపీ అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అధి కారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు అభివృద్ధి పనుల నివేదికలను చదివి వినిపించారు. సమా వేశంలో వైస్ ఎంపీపీ మనోహర్, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, అచ్చంపేట్ విండో చైర్మన్ నర్సింహారెడ్డి, మండల అధికా రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలోకి 'మండల పరిషత్'

ఫైళ్లను తరలిస్తున్న సిబ్బంది

నాగిరెడ్డిపేట, మే 27: నాగిరెడ్డిపేట మండల పరి షత్ కార్యాలయం పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. దీంతో ఈ కార్యాలయాన్ని వెనుక భాగంలో ఉన్న ఉపాధి హామీ కార్యాలయానికి మార్చుతున్నట్లు ఎంపీడీవో పర్వన్న సోమ వారం తెలిపారు. మండల పరిషత్ కార్యాల యాన్ని 1986లో నిర్మించగా ప్రస్తుతం శిథిలా వస్థకు చేరింది.భవనం పెచ్చులూడి సిబ్బందిపై పడుతుండడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. దీంతో కార్యాలయాన్ని పక్కనే ఉన్న ఉపాధి హామీ కార్యాలయంలోకి మార్చుతు న్నట్లు చెప్పారు. ఇక నుంచి కార్యాలయానికి సంబంధించి పనుల కోసం వారు ఉపాధి కార్యాలయంలో ఉన్న మండల పరిషత్ కార్యా లయానికి రావాలని ఎంపీడీవో సూచించారు.

కంచె లేక ప్రమాదాలు

మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి 45 ఏండ్లు అవుతున్నా ఇప్పటి వరకు ప్రహరీ నిర్మిం చలేదు. కనీసం చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయ కపోవడం గమనార్హం. కంచెలేకపోవడంతో పశువులు, మేకలు పలుమార్లు విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించి ప్రమాదాల నుంచి ప్రజలు, నోరులేని జీవాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. – నాగిరెడ్డిపేట, మే 27

ఐకేపీ కార్యాలయంలో ఆడిట్

నాగిరెడ్డిపేట, మే27 : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం మండల సమాఖ్య, గ్రామ సంఘాల 2023, 2024 ఆర్థిక సంవత్స రానికి చెందిన లావాదేవీలపై ఆడిట్ చేప ట్టినట్లు ఐకేపీ ఏపీఎం జగదీశ్ తెలిపారు. జిల్లాకు చెందిన ప్రశాంత్ అండ్ కంపెనీకి చెందిన ఆడిటర్ ప్రశాంత్ ఆడిట్ చేస్తు న్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 32 సంఘాలకు చెందిన ఆర్థిక లావాదేవీలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు ఆడిటర్ ప్రశాంత్ తెలిపారు. ఆడిట్ అనంతరం నివేదికలను ఐకేపీ కార్యాలయంలో అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, సుజాత, అకౌంటెంట్ రాజు, రవి తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో ఆడిట్ చేస్తున్న సిబ్బంది

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ గుగులోత్ రవి, S/o. పుల్య, యెల్లంపేట గ్రామం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం ప్లాట్ నెం. 171, దీని యొక్క విస్తీర్ణం: 121 చ॥గ॥, మరియు దీని యొక్క సర్వే నెం. 267/5, 267/4, 267/6, 267/3, 267/8, 267/1, 267/7, (సూర్య నగర్), ఘన్‌పూర్ గ్రామం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించి నారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యా లయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యం తరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 27-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.